



పాతసినిమాలకు సంబంధించిన విశేషాలు.. నటీనటుల గురించి, సినిమాల గురించి, సాంకేతిక నిపుణుల గురించి.. వగైరా..వగైరా. ప్రతినెలా ఓసారి అలనాటి సినీరంగంలోకి తొంగిచూద్దాం

# జి. వీరయ్య

## (ఫిల్మాలయ – 1975, డిసెంబర్ సంచిక నుంచీ)


జి.వీరయ్య పరిచయం

G V Veeraiah Cine Actor

ఫోటోలు: జి.వి.జి

"మాది లవ్ మేరేజ్ అండి. మేమిద్దరం ప్రేమించుకొని, గూడూరుకు పారిపోయి అక్కడ చక్కా పెళ్లాడేసుకున్నాం. మా ఆవిడ ఇప్పుడు నిండు చూలాలు కూడాను," అన్నాడు ఇంతవరకు 50 చిత్రాలలో నటించిన జి. వీరయ్య.

"అలాగా! శుభం! గుమ్మడి పండు లాంటి అబ్బాయి మీకు కలుగుతాడు లెండి," అన్నాను కెమెరాలో ఫిలిమ్ లోడ్ చేస్తూ.

"అంతా భగవంతుని దయ," అన్నాడు వీరయ్య.

"మధ్య భగవంతుని దయ ఏమిటి? అంతా మీ శ్రమ ఫలితం," అన్నాను.

"అవునండి," అన్నాడు వీరయ్య ముందు మందహాసం చేసి, తర్వాత అందులోని అంతరార్థం బోధపడినట్లుంది-విరగబడి నవ్వాడు. ఆయనెందుకలా నవ్వుతున్నాడో అర్థం కాక ప్రశ్నార్థకంగా చూస్తూన్న భార్య చెవిలో ఆ జోక్ విడమర్చి చెప్పాడు. సిగ్గుతో ఆమె ముఖం ఎరుపెక్కగా తుర్రుమని వాళ్ళింట్లోకి పారిపోయింది. "భలే జి. వి. జి. గారు" అన్నాడు వీరయ్య నవ్వుతూ.

"మీకు నాకన్నా ఒక్క 'జి' మాత్రం తక్కువ. లేకపోతే నా అంత పొడగరి అయి ఉండేవారేమో!" అన్నా.

"అవునవును, సార్! నేను 'జి. వి.' ని మాత్రమే కదా? అంటే 'జీవి'-కష్టజీవిని" అన్నాడు వీరయ్య.

"మాది లవ్ మేరేజ్ అండి. మేమిద్దరం ప్రేమించుకొని, గూడూరుకు పారిపోయి అక్కడ చక్కా పెళ్లాడేసుకున్నాం. మా ఆవిడ ఇప్పుడు నిండు చూలాలు కూడాను," అన్నాడు ఇంతవరకు 50 చిత్రాలలో నటించిన జి.వీరయ్య.

"అలాగా! శుభం! గుమ్మడి పండు లాంటి అబ్బాయి మీకు కలుగుతాడులెండి," అన్నాడు వీరయ్య.

"మధ్య భగవంతుని దయ ఏమిటి? అంతా మీ శ్రమ ఫలితం," అన్నాను.

"అవునండి," అన్నాడు వీరయ్య ముందు మందహాసం చేసి, తర్వాత అందులోని అంతరార్థం బోధపడినట్లుంది–విరగబడి నవ్వాడు. ఆయనెందుకలా నవ్వుతున్నాడో అర్థం కాక ప్రశ్నార్థకంగా చూస్తూన్న భార్య చెవిలో ఆ జోక్ విడమర్చి చెప్పాడు. సిగ్గుతో ఆమె ముఖం ఎరుపెక్కగా తుర్రుమని వాళ్ళింట్లోకి పారిపోయింది. "భలే జి. వి. జి. గారు" అన్నాడు వీరయ్య నవ్వుతూ.

"మీకు నాకన్నా ఒక్క "జి" మాత్రం తక్కువ. లేకపోతే నా అంత పొడగరి అయి ఉండేవారేమో!" అన్నా.

"అవునవును, సార్! నేను 'జి. వి.' ని మాత్రమే కదా? అంటే 'జీవి'–కష్టజీవిని" అన్నాడు వీరయ్య.

ఆయన పరిచయం ఆయన వాక్యాల్లోనే –

★ ★ ★ ★ ★

నల్గొండ జిల్లా సూర్యాపేట తాలూకాకు చెందిన ఫణిగిరి గ్రామంలో 1947 ఫిబ్రవరి 5న పుట్టాను. గట్టు నర్సమ్మ, గట్టు సింహాద్రయ్య మా జననీ జనకులు. నాకొక అక్క మాత్రం ఉంది. పేద కుటుంబం మాది. ఫణిగిరి గ్రామస్థులు సాయంతో అక్కడే 8వ తరగతి వరకు చదివాను. హైస్కూలు చదువుకు సూర్యాపేటకు మా అమ్మతో చేరుకున్నాను. వెంపటి బచ్చయ్యగారనే ఆయన సాయంతో జిల్లా పరిషత్ హైస్కూల్లో చేరాను. అక్కడ H.S.C. ఫైనల్ ఇయర్ స్టూడెంట్ అసోసియేషన్ లో ఇండిపెండెంట్ గా "తెలుగు శాఖ" సెక్రెటరీగా గెలిచాను కాని, H.S.C. పరీక్షల్లో ఓడిపోయాను. దాంతో చదువుకు బ్రేక్ పడింది. ఏదైనా ఉద్యోగం చేయక తప్పింది కాదు. కాని, నాకక్కడ ఏం ఉద్యోగం దొరుకుతుంది? 'చెడి చెన్నపట్నం చేరు' అని కదా పెద్దలన్నారు? అక్కడి ఉపాధ్యాయులు, ఇతర మిత్రుల సహాయంతో 1967 లో నేలపట్ల గోపాలరావుగారనే వ్యక్తితో కొట్టు ఉంది. ఆ కొట్టులో కాగితం పువ్వులు కట్టడం నా పని. రోజుకు 5 రూపాయల కూలి. ఆ కొట్టులో పని చేయడం వల్ల తరచు స్టూడియోలకు వెళ్ళవలసి వస్తూండేది.

ఒక రోజు వాహిని స్టూడియో 1వ ఫ్లోర్ లో "చిక్కడు-దొరకడు" షూటింగ్ సమయంలో డైరెక్టర్ బి.విఠలాచార్యగారిని కలుసుకోవడం జరిగింది. నాకంతకు ముందే సినిమాలలో ఎందుకు ప్రయత్నించకూడదు — అనే తలంపు కలిగింది. వెంటనే నా కోర్కెను విఠలాచార్య గారికి వెల్లడి చేశాను. ఆయన నవ్వుతారేమో అనుకున్నాను. ఎంచేతంటే నా పొట్టి ఆకారానికి ఎవరు వేషం ఇస్తారు? అలాంటి పాత్రలు చిత్రాల్లో ఉంటాయా? కాని, ఆయన నవ్వలేదు. తప్పకుండా ఇస్తానన్నారు. నా పరిస్థితి వివరించాను. తన "అగ్గిదొర" చిత్రంలో "దొడ్డదొర" పాత్రనిచ్చారు. అదే నా తొలి చిత్రం. అంచేతే నా లెటర్ హెడ్ లో ఆ పేరు వేసుకున్నాను.

అంతకు ముందు గోల్డన్ స్టూడియోలో హీరో శోభన్ బాబు గారిని కలుసుకున్నప్పుడు "బాబూ! భావన్నారాయణగారిని గాని, విఠలాచార్యగారినిగాని కలుసుకో. వాళ్ళుతీసే జానపదచిత్రాలలో నీకు ఛాన్సులు ఇస్తే నువ్వు మద్రాసులోనే స్థిరపడిపోవొచ్చుగా?" అని సలహా ఇచ్చారు. భావన్నారాయణగారేమో "నేనిప్పుడు జానపద చిత్రాలు తీయడం లేదు" అన్నారు. విఠలాచార్యగారి ధర్మమా అని సినిమా నటుడ్నయ్యాను. అలా ఆ తర్వాత పది చిత్రాలలో నటించాక శ్రీ శోభన్ బాబు గారిని కలుసుకొని, "మీ దయవల్ల పది చిత్రాలలో ఆక్ట్ చేశానండి." అన్నాను. "వెరీ గుడ్! ఇక నీకేం ఢోకా లేదు." అని ఆశీర్వదించారాయన. ఆ తర్వాత మరో 27 చిత్రాలలో నటించాను. ఇలా ఇండస్ట్రీలో పెద్దవారందరి కరుణకు పాత్రుడ్ని కాగలగడం నా పూర్వజన్మ సుకృతమనే అనుకోవాలి.

డైరెక్టర్ బి. ఎస్. నారాయణరావుగారు "మేనకోడలు" చిత్రంలో మంచి వేషం ఇచ్చారు. అలా శ్రీయుతులు సునీల్ చౌదరి, కె. రాఘవులు, దాసరి నారాయణరావుగార్ల ఆదరణ లభించింది. దాసరి నారాయణరావు గారు తొలుత దర్శకత్వం వహించిన "తాత — మనవడు"లో మంచి ఛాన్సు ఇచ్చారు. ఆయన ఆ తర్వాత దర్శకత్వం వహించిన "సంసారం — సాగరం, బంట్రోతు భార్య, రాధమ్మ పెళ్ళి, తిరుపతి, దేవుడే దిగివస్తే, లక్ష్మణ రేఖ, బలిపీఠం" ప్రతి చిత్రంలోనూ నాకు ఛాన్సులు ఇచ్చి, పోషించారు. ఇప్పటికీ నేనేదైనా ఫిలిమ్ కంపెనీకి వెళ్తే," ఆదుగోరా, దాసరిబిడ్డ వచ్చాడు." అంటూంటారు. ఇంకా "వీర పూజ, రక్త సిందూరం, భలే మొనగాడు, చిన్నారి పాపలు, సప్త స్వరాలు, అగ్గి మీద గుగ్గిలం, పేదరాశి పెద్దమ్మ కథ, రాజసింహ, అగ్గి వీరుడు, ఉక్కుపిడుగు, కథానాయిక మొల్ల, గండర గండడు, భలే పాప, ఇంటి గౌరవం, అదృష్టదేవత, సుగుణ సుందరి కథ, విక్రమార్క విజయం, పంచకల్యాణి-దొంగల రాణి, పిల్లా-పిడుగా, సి.ఐ.డి. రాజు, ఆడపిల్లల తండ్రి, ఆస్తి కోసం, దేవుడు చేసిన పెళ్ళి, వయసొచ్చిన పిల్ల, మా ఊరి గంగ, గుణవంతుడు, సంసారం, ఈ కాలపు పిల్లలు, బంగారు మనిషి, కోటలో పాగా" తెలుగు చిత్రాలు, "రాణి ఔర్ లాల్ పరి (హిందీ), వాగ్దాన (కన్నడం), కులందై ఉళ్ళం, కలియుగ కణ్ణన్ (తమిళం), చిత్రమేళ, విమోచన సమరం, (మలయాళం) చిత్రాలలో నాకు అవకాశాలిచ్చిన దర్శక నిర్మాతలందరికీ కృతజ్ఞుడ్ని. కొన్ని తమిళ, హిందీ నాటకాలలో కూడా నటించాను. "రక్త కన్నీరు" హిందీ నాటకంలో తరచు పాల్గొంటూంటాను.

ఒకప్పుడు నేను "ముత్తు చిప్పి బ్రేసరీస్" అనే బ్రేసరీస్ తయారు చేసే సంస్థలో మేనేజర్ గానూ పని చేశానండోయ్! అప్పుడే ఆ కొట్టుకు ఎదురింట్లో ఉండే మల్లికతో పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారింది. మేం తరచు రహస్యంగా కలుసుకుంటూండే వాళ్ళం. "నేను నీకన్నా పొట్టి కదా?" అన్నాను. "పొట్టి అయితే ఏమండి? మీ మంచి గుణం నన్నాకర్షించింది." అందామె. మా వివాహానికి ఆమె తల్లితండ్రులు

అంగీకరించలేదు. వెంటనే మేం 24-6-74 న వెంకటేశ్వర్లు అనే మిత్రుని సాయంతో గూడూరుకు పారిపోయాం. అక్కడ ఓ దేవాలయంలో శ్రీ రామచంద్రయ్యగారు, పలువురు బంధుమిత్రుల ఆశీర్వాదాలతో భక్తి గీతాలు గ్రామఫోన్ లో వినిపిస్తూండగా మా వివాహం జరిగిపోయింది. మా వివాహాన్ని చూట్టూ మేడల మీద నించి, బండ్ల మీద నిలబడి – ఎంతో మంది తిలకించడం చూసి, "మల్లికా! వాళ్ళు మనల్ని చూసి నవ్వుకుంటున్నారనుకుంటున్నావా?" అన్నాను. "నవ్వితే నవ్వనీయండి. అది నేను పట్టించుకుంటేగా? ఈ మాత్రం భరించలేకపోతే మీకు భార్యనెలా అవుతాను?" అంది. మల్లిక నా అర్ధాంగి అవడం కూడా నా పూర్వజన్మ సుకృత మనుకుంటూంటాను.

సరే ... పెళ్ళయిన వెంటనే నేను 'తిరపతి' షూటింగ్ లో పాల్గొనడానికి ఏకాయెకీన బెంగళూరుకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడే మా హనీమూన్. బెంగళూరులో శ్రీయుతులు రాజ్ బాబు, దాసరి నారాయణరావు, నిర్మాత ప్రసాదరావు, శ్రీరాజ్, రాఘవరావు, ఛాయాగ్రాహకుడు మణి, నటులు మురళీమోహన్, చిట్టిబాబు, అప్పారావు, సూర్యచంద్రరావు, సువాసు, ఏచూరి ప్రభృతులు నూతన దంపతులైన మమ్మల్ని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

ఈ లోగా మల్లికను నేను లేవదీసుకుపోయానని – మద్రాసులో నా స్నేహితులు ముత్తుస్వామి, రామస్ దొరైలు పోలీస్ స్టేషన్ లో ఉన్నారని తెలిసి, ఎకాయెకీన సతీ సమేతంగా మద్రాసుకు చేరుకున్న వెంటనే ఆ పోలీస్ స్టేషన్ కు వెళ్ళాను. మా వివాహం గురించి అంతా చెప్పాను. "అలా తొందరపడవచ్చా?" అని పోలీస్ స్టేషన్ లో ముందు నన్ను తిట్టినా, తర్వాత మా ఇద్దరినీ ఆశీర్వదించారు!

ఇలా ఎందరో సహృదయుల ఆశీస్సుల వల్లనే నేనిలా జీవ యాత్ర సాగిస్తున్నాను. "తాతా మనమడు" వగైరా చిత్రాల ఫంక్షన్ లకు ఇతర నటీనటులతో పాటు నన్నూ మన రాష్ట్రం లోని ముఖ్య కేంద్రాలకు తీసుకు వెళ్ళడమే కాక అక్కడ మూగిన జనవాహినికి నేను కనిపించేలా కొందరు నన్ను భుజాల మీద ఎక్కించుకొని పరిచయం చేస్తూంటే, నా కళ్ళు చెమ్మగిల్లుతూంటాయి.

ప్రేక్షకుల ఆదరాభిమానాలు కూడా పొందగలిగిన నేను నిజంగా అందరికీ ఎంతో ఋణపడి ఉన్నాను. నిజమేనండి. లేకపోతే – అందరికన్నా పొట్టివాడ్నయిన నేను నటుడుగా స్థిరపడడమేమిటి? అంతా సహృదయుల చలవ వల్లనే కదా?

★ ★ ★ ★ ★

"అయినా, ఈ కాగితం పూలు కట్టే వృత్తిని మాత్రం మానలేదన్న మాట?" అడిగాను ఫోటోలు తీస్తూ.

"ఎలా మానగలనండి! మద్రాసుకు నేను వచ్చిన కొత్తల్లో నాకు జీవనోపాధి కలిగించింది ఈ కాగితం పూలే కదా? షూటింగ్ లు లేనప్పుడు ఈ పనే. నేను మద్రాసుకు వచ్చినప్పట్నుంచి ఈ గుడిసెలోనే కాపురముంటున్నాను. ఇప్పుడు పాతిక రూపాయల అద్దె." అని వీరయ్య అంటూండగా అతని భార్య సమీపంగా పాకలో ఉన్న కొట్టులోంచి ఒక గోలీ సోడా తీసుకొచ్చింది.

"తీసుకోండి, సార్! మంచి ఎండలో వచ్చారు," అన్నాడు వీరయ్య, సోడాకాయను బొటన వేలితో కొట్టి ఇస్తూ. "మా లాంటి చిన్న వేషాలు వేసే వారిని, అందులో నా లాంటి పొట్టివాడ్ని పత్రికలలో ఎవరు పరిచయం చేస్తారండీ – మీరొక్కరు తప్ప. అందుకే జి. వి. జి. గారంటే ఈ ఇండస్ట్రీలో మంచి పేరు." అన్నాడు వీరయ్య.

"అలాగా? నా కంత మంచి పేరుందా?" అన్నాను లోపల పొంగిపోతూన్న సోడాద్రావకం పైకెగయకుండా సీసా మూతి వద్ద అరచేతిని అడ్డంగా నొక్కి ఉంచి.

"మీ దారి మీదే సార్! మీరు లేని పోని సినిమా రాజకీయాలలో తల దూర్చరు. సెట్ స్ కు వస్తూంటారు. మీ పనేదో చూసుకుంటారు. ఏదో జోక్ వేసి అందర్నీ నవ్వించి వెళ్లిపోతూంటారు," అన్నాడు వీరయ్య.

"చూడండి. కాగితం పువ్వులంటే ఎందరికో చులకన. కాని, మీలాంటి వారికి ఇది జీవనోపాధి. ఎంత పెద్ద ఉద్యానవనం సెట్ వేసినా ఈ కాగితం పూలు లేకపోతే అందం, నిండుతనం ఎక్కుడుంటాయి? కాని, మీ శ్రీమతి పేరు మంచి పువ్వు పేరు. మీరిద్దరూ, కలకాలం చిలకా గోరింకల్లా ఉండాలి," అని నేను కూడా ఆశీర్వదించాను.

COMMENTS